తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
బుధవారం
26 నవంబర్ 2025
పేజీలు : 8

## మహిళా సంక్షేమానికి పెద్దపీట వేసిన
# ఘనత కాంగ్రెస్ పార్టీదే

### నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైయ వీర్ రెడ్డి

### రూ.13.16 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాల పంపిణీ



## పిల్లల్లోని క్రీడా నైపుణ్యాన్ని గుర్తించాలి : ఎస్పీ కె.నరసింహ



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** అగర్తలా పట్టణంలో జరిగే జాతీయస్థాయి క్రీడా చేస్ పోటీలకు సూర్యాపేట పట్టణానికి చెందిన రాడికల్ చెస్ అకాడమీ విద్యార్థిని మాస్టర్ ఇందిర ఎంపికైన సందర్భంగా చెస్ అకాడమీ నిర్వాహకులు అనిల్ కుమార్ విద్యార్థులతో కలిసి జిల్లా ఎస్పీ నరసింహ ను జిల్లా పోలీస్ కార్యాలయం మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. 17 సంవత్సరాల విభాగంలో జాతీయస్థాయి చెస్ క్రీడా పోటీలకు ఎంపికైన మాస్టర్ ఇందిరను ఎస్పీ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.జాతీయ స్థాయిలో విజయం సాధించి జిల్లాకు పేరు తీసుకురావాలని అన్నారు.పిల్లల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని తల్లిదండ్రులు విద్యార్థులు గుర్తించాలని,వారికి నచ్చిన రంగంలో ప్రోత్సహించాలని అన్నారు. క్రీడలు మానసిక, శారీరక దృఢత్వానికి దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడల వైపు దృష్టి సారించాలని అన్నారు.

## దశాబ్దాల ఆదివాసీ గిరిజనుల కల నిజం చేసిన ఎమ్మెల్యే పాయం..

- 23 లక్షల తో చేపట్టిన గ్రావెల్ రహదారి ప్రారంభోత్సవం
- ఎమ్మెల్యే పాయం
- ఘనంగా ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన గిరిజనులు

**బూర్గంపహాడ్ నవంబర్ 25 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక పంచాయతీలో శ్రీరాంపురం ఎస్టి కలనీకి రహదారి సౌకర్యార్థం సుమారు 23 లక్షల వ్యయం తో నిర్మించిన గ్రావెల్ రోడ్డుని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు శ్రీరాంపురం ఎస్ టి కాలనీ గ్రామ ప్రజల ఇబ్బందులను, వర్షాకాలంలో వారు పడుతున్న అవస్థలను పట్టించు కోలేదన్నారు. ఈ రోడ్డు అభివృద్ధి ద్వారా ప్రజల రాకపోకలు సులభతరం అవడంతో పాటు, విద్యార్థుల ప్రయాణం, రైతుల వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, వైద్య సేవలకు మరి ముఖ్యంగా అత్యవసర సేవల చేరు కోవడం వంటి అనేక అంశాలు మరింత మెరుగుపడ నున్నాయని అన్నారు. అలాగే పిల్లల చదువుకునేందుకు అంగన్వాడీ కేంద్రం, కరెంటు,



## మహిళల సంక్షేమం కోసం కృషి చేస్తున్న
# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

### ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి



**కల్లూరు నవంబర్ 25 (జనంసాక్షి):** మహిళల సంక్షేమం పేద ప్రజల అభ్యున్నతికోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ ఘట్టా రాగమయి అన్నారు.కల్లూరు వ్యవసాయ మార్కెట్ ఆవరణలో కల్లూరు, తల్లాడ మండలాలకు చెందిన మహిళలకు ఇందిరా మహిళా శక్తి అమలులో భాగంగా చీరెల పంపిణీకార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలపు తున్నా యన్నారు. ముఖ్యంగా ఆడపడుచులు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి సాధించేలా చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తయారు చేసేందుకు ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నారని చెప్పారు. రాసున్న ఎన్నికలలో ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలనికోరారు. మహిళలకు ప్రతి ఇంటికి వెళ్ళి బొట్టు పెట్టి చీరెలు అందచేయా లని సిబ్బందికి సూచించారు. కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వం మిగతా 2లో

## జనంసాక్షి కథనం ఎఫెక్ట్

- వసతి గృహాన్ని సందర్శించిన ఏఎస్‌సిడిఓ
- సమస్య ఉన్న మాట నిజమే



**ఖమ్మం, (జనంసాక్షి ):** ఖమ్మం నగరంలోని ఎన్ఎస్పి క్యాంపులో ఉన్న ప్రీ మెట్రిక్ ఎస్సీ బాలుర వసతి గృహం (సీ ), బాలుర ఆనంద నిలయం వసతి గృహాల్లో 'అన్నం ఒకచోట.. చికెన్ మరోచోట ' అని శీర్షికన కథనం ప్రచురితమైన విషయం పాఠకులకు విధితమే. దీనిపై స్పందించిన ఇన్చార్జి ఎస్సీ డిడి గుడికందుల జ్యోతి వసతి గృహాన్ని పరిశీలించాలని ఇన్చార్జి ఏ ఎస్ సి డి ఓ అబ్దుల్ రహూఫ్ ను ఆదేశించారు. దీంతో మంగళవారం సాయంత్రం ఆయన ఎన్ఎస్పీ క్యాంపు లోని వసతి గృహాలను సందర్శించి జనంసాక్షి కథనం పై ఆరా తీశారు. కథనంలో పేర్కొన్న అంశాలు అక్షరసత్యమని ఆయన దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఈ విషయాన్ని రిపోర్టు రూపంలో జిల్లా అధికారికి పంపిస్తామని ఆయన చెప్పారు. దీనిపై వసతి గృహ సంక్షేమాధికారి స్టాలిన్ ను హెచ్చరించామని, ఏ వసతి గృహంలో చేయాల్సిన వంట ఆ వసతి గృహంలోనే చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. అయితే గతంలో ఇదే వసతి గృహంలో ఒక దళిత సామాజిక వర్గానికి చెందిన వార్డెన్ పనిచేసినప్పుడు ఎట్టి పరిస్థితుల్లో వంట వేరువేరు వసతి గృహాల్లో చేయాల్సిందేనని, లేనిపక్షంలో శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఆదేశించడమే కాకుండా, తూచా తప్పకుండా జరిగే విధంగా చర్యలు తీసుకున్నారు. నేటి ఏ ఎస్ సి డిఓ సుమారు గత సంవత్సరంన్నర కాలంగా పలుమార్లు వసతిగృహాన్ని సందర్శించినప్పటికీ ఈ పరిస్థితిని గమనించకపోవడం గమనార్హం. పత్రికలో ప్రచురించిన తర్వాత వసతి గృహానికి వెళ్లి వంట ఇలా చేయొద్దని తెలియజేసి వచ్చారు. అంటే ఆ ఏ ఎస్ సి డిఓ గత సంవత్సర కాలంగా వసతి గృహాన్ని సందర్శించినప్పుడు ఏమి పరిశీలించారని కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ఇలా రెండు చోట్ల వేరువేరు విధాలుగా వంట చేస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తూ అయోమయ పరిస్థితికి కారణమైన వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# దశాబ్దాల ఆదివాసీ గిరిజనుల కల నిజం చేసిన ఎమ్మెల్యే పాయం..

ఆరోగ్య కేంద్రం, త్రాగు నీటి సదుపాయాలు మొదలగునవి అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముందుగా ఎమ్మెల్యే పాయింకు గిరిజనులు శాలువా కప్పి సన్మానించి పూల బొకే అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ గ్రామానికి రోడ్డు మార్గాన్ని సుఖమయం చేస్తూ ఫారెస్ట్ అధికారులతో, ఐటీడీఏ వారితో, రెవెన్యూ డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి పర్మిషన్లు రప్పించి రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తో ఈ రోడ్డు పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరయ్యారు. ఎన్నో సంవత్సరాలుగా రహదారి కోసం ఎదురు చూస్తున్న గ్రామ ప్రజల ఆశలు నెరవేర్చిన ఎమ్మెల్యే పాయింకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ ప్రసాద్, పి ఆర్ ఏ ఈ చారి, పి ఆర్ డి ఈ వెంకటేశ్వర్లు ప్రభుత్వ అధికారులు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంగువ రమేష్, భజన ప్రసాద్, సిపిఐ పార్టీ నాయకులు ముప్వ వెంకటేశ్వరరావు (లడ్డ) సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పేరాల శ్రీనివాసరావు, వారాల వేణు, శనగ కిషోర్, రోడ్డు కాంట్రాక్టర్ బాదం రమేష్ రెడ్డి, లాలయ్య, శంకర్ గార్లపాటి, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మహిళా నాయకులు కార్యకర్తలు, ఎస్ టి కాలనీ, చింతకుంట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమం కోసం కృషి చేస్తున్న

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రెండు రోజులలో చేరెల పంపిణీ కార్యక్రమం పూర్తి కావాలని సూచించారు. చీరెల పంపిణీలో తేడాలు ఉంటే ఎంపీడీఓ, తహసీల్దార్, ఇతర అధికారులను సంప్రదించాలని సూచించారు. ఎలాంటి పక్షపాతం లేకుండా సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరంర కల్లూరు మండలంలో 61 మంది లబ్ధిదారులకు రూ. 18, 43,500 సీఎమ్ రిలీఫ్ ఫండ్, తల్లాడ మండలానికి 64 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ రూ. 17, 91,500 విలువైన చెక్కులు అందచేసారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టాదయానంద్, ఏఎంసీ చైర్మెన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, తాసిల్దార్ పులి సాంబశివుడు, తల్లాడ తాసిల్దార్ టీ కరుణాకర్ రెడ్డి,ఎంపీడీవోలు చంద్రశేఖర్, సురేష్ బాబు,ఏపిఎం అశోక్ రాణి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్రావు ఏనుగు సత్యంబాబు , ప్రముఖ కాంట్రాక్టర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తల్లపురెడ్డి అనిమిరెడ్డి,భాగం ప్రభాకర్ చౌదరి లక్కినేని కృష్ణ, కళ్యాణపు వెంకటేశ్వరరావు, దిరిశాల నరసింహారావు, కిసర మోహన్ రెడ్డి, ఆలకుంట నరసింహారావు, మర్సకట్ల బాలశౌరి, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మచ్చ వెంకటేశ్వరరావు, లక్కినేని రమేష్ ,తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాపా సుధాకర్ దగ్గుల రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కొర్ల గూడెం గ్రామంలో మహిళలకు చీరలు పంపిణీ చేసిన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్**

కల్లూరు మండల పరిధిలోని కొర్లగూడెం గ్రామంలో ఇందిరా మహిళా శక్తి కింద స్వయం సహాయక సంఘాల మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన చీరలను కల్లూరు డివిజనల్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ మంగళవారం పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ స్వయం సహాయక సంఘాలకు అందిస్తున్న వడ్డీ లేని రుణాలను, పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలుఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ డివిజనల్ కార్యాలయ సిబ్బంది ఇమ్మడి రామారావు, కొర్లగూడెం పంచాయతీ కార్యదర్శి రాంప్రసాద్ పలువురు మహిళా సోదరీమణులు పాల్గొన్నారు.

# అరటి తోట విషయంలో కత్తులతో దాడి

**అశ్వరావుపేట నవంబర్ 24 (జనంసాక్షి):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం నారంవారిగూడెంలో ఓ పొలం విషయంలో రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణ రక్తసిక్తం అయింది.ఓ ఐదెకరాల పొలంను శ్రీ హరి అనే వ్యక్తి వద్ద నారవారిగూడెం గ్రామానికి చెందిన మంగా వెంకటేశ్వర్లు మంగా గణేష్ లు కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన భూమిలో అరటి తోట వేశారు.ఈ భూమి తమదేనంటూ ఇదే గ్రామానికి చెందిన గేదెల విష్ణు కుటుంబం తమ వద్దను ఆధారాలు చూపిస్తున్నారు. రెండు వర్గాల మధ్య పొలం మాదంటే మాదని ఘర్షణ పడుతూ పోలీసులను ఆశ్రయించారు. మూడు నెలలుగా వీరి పంచాయతీ కొలిక్కి రాలేదు.ఇరువర్గాలు పోలీస్ స్టేషన్లో ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్న తర్వాత గేదెల విష్ణు తన కుమారుడు గేదెల సురేషు అరటి తోటను నరికి వేశారని మంగ వెంకటేశ్వర్లు గణేష్ ఆరోపిస్తూ చేను వద్దకు వెళ్లారు. ఈ క్రమంలో ముందుగానే పొలంలో ఉన్న గేదెల విష్ణు కుటుంబ సభ్యులతో మాట్లాడే క్రమంలో ఇరువర్గాలు ఘర్షణ పడ్డారు. ఘర్షణలో కర్రలతో కొట్టుకొని గొడవ తారస్థాయికి చేరడంతో గేదెల విష్ణు మనవడు గేదెల వినయ్ కత్తితో మంగా వెంకటే శ్వర్లు మంగా గణేష్ పై దాడి చేయడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావంతో ఇద్దరూ కుప్పకూలిపోయిన ఇద్దరినీ హుటాహుటిన అశ్వరావుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో ఇద్దరినీ ఖమ్మం తరలిస్తు న్నారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.




## పెంచికల్ దీన్నే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాతల వితరణ

**నేరేడుచర్ల (జనంసాక్షి) :**

మండలంలో పెంచికల్ దిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వివిధ రకాల వస్తువులు అందించి దాతలు వితరణ చూపారు. 2005 - 2006 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల బృందం 20 వేల రూపాయల, రెండు ఇనుప బీరువాలను పాఠశాలకు బహూకరించారు. హైదరాబాదులో స్థిరపడిన పెంచికల్ దిన్నె గ్రామానికి చెందిన రిటైర్డ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిరికొండ కృష్ణ వారి తల్లిదండ్రులైన సిరికొండ వెంకటలక్ష్మి, తిరుపతయ్య, జ్ఞాపకార్థం పదివేల రూపాయల ఖరీదు చేసే వాటర్ డిస్పెన్సర్ ను బహుకరించారు.ఈ సందర్భంగా దాతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పల్లెపంగు నాగరాజు, షేక్ గౌస్,ఉప్పెల్లి రాజశేఖర్,సిరికొండ కృష్ణ, గ్రామ పెద్దలు వల్లంశట్ల లచ్చయ్య, ధూపాటి శ్రావణ సంధ్య,నర్సింగ్ స్వాతి, ఉపాధ్యాయులు టి. రాఘవరెడ్డి, ఎల్ గోపయ్య, కె .ఆర్ శ్యాంసుందర్రావు,ఎస్ అనిల్ కుమార్,కె సైదులు, బి.లింగయ్య, ఎం శ్రీనివాసరెడ్డి,బోధ నేతల సిబ్బంది నవీన్ కుమార్, బాబా తదితరులు పాల్గొన్నారు.

## చీరలతో పాటు మహాలక్ష్మి పథకం అమలు చేయండి

### ఐద్వా సత్తుపల్లి డివిజన కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి

**కల్లూరు నవంబర్ 25 (జనంసాక్షి)**



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని చీరలతో పాటు మహాలక్ష్మి చేయూత పథకాన్ని కూడా వెంటనే అమల్లోకి తీసుకురావాలని ఐద్వా సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ మహిళలకుఉచిత బస్సు పథకం అమలు చేసి బస్సుల సంఖ్య పెంచకపోవడంతో మహిళలు ఇబ్బందులు గురవుతున్నారని బస్సుల సంఖ్య పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. .అర్హులైన ప్రతి మహిళకు నెలకు 2500 అందించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి మహిళ ఆత్మగౌరవంతో జీవించాలంటే మహాలక్ష్మి పథకం చేయూత పథకం వెంటనే అమలుపరచాలి .అలాగే గ్రామీణ ప్రాంత మహిళల సౌకర్యార్థం బస్సు సర్వీసులను పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు..

# గిరిజనలు ఎమ్మెల్యే పాయంకు వినతి పత్రం అందజేత

**బూర్గంపహాడ్ నవంబర్ 25 (జనంసాక్షి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం మోత పట్టి నగర్ గ్రామ పంచాయతీ పరిధి చింతకుంట గ్రామం ఆదివాసి గిరిజనులు మౌలిక వసతుల కల్పనకు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందజేశారు. చింతకుంట గ్రామస్తులు వారి గ్రామానికి రోడ్డు, కరెంటు, అంగన్వాడి స్కూలు, మంచినీటి సదుపాయం, ఆరోగ్య కేంద్రం, తదితర మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యే కి వినతి పత్రం అందజేసినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ చింతకుంట ఆదివాసి గిరిజన గ్రామానికి రోడ్డు కరెంటు అన్ని వసతులు సమకూర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించే విధంగా అధికారులతో మాట్లాడి చింతకుంట గ్రామానికి కావలసిన వసతుల పనుల నిమిత్తం ఎంత ఖర్చు అవుతుందో అంచనా వేసి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అన్ని వసతులు కల్పిస్తామని ఆయన ఆదివాసీ గిరిజనులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సీనియర్ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్వా వెంకటేశ్వర్లు (లడ్డా), సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాసరావు, చింతకుంట ఆదివాసి గిరిజన బిడ్డలు పాల్గొన్నారు.

# మహిళలపై దాడుల వ్యతిరేక దినోత్సవ ర్యాలీ

**చంద్రుగొండ, నవంబర్ 25(జనంసాక్షి):**

మహిళలపై దాడుల వ్యతిరేక దినోత్సవ ర్యాలీ చంద్రుగొండ మండల కేంద్రంలోని ప్రతిభ పాఠశాల విద్యార్థులు నిర్వహించారు. పాఠశాల నుండి ప్రధాన సంఖ్య వరకు విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. మహిళలపై దాడులను వారు తీవ్రంగా ఖండించారు. ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎండి ఖాజా హుస్సేన్, ప్రిన్సిపాల్ పర్వీన్, కానిస్టేబుల్స్ రాంబాబు, రామస్వామి పాఠశాల ఉపాధ్యాయులు షబానా అరుణ స్వాతి తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

○ నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైయ వీర్ రెడ్డి ○రూ.13.16 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాల పంపిణీ



**హాలియా నవంబర్ 25 జనంసాక్షి**
మహిళా సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడి అభ్యర్థు. ల గెలుపుకు సహకరించాలని అన్నారుమంగళవారం హాలియా పట్టణంలోని చైతన్య ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని మహిళా సంఘాలకు మహిళా శక్తి పథకం కింద రూ.13.16 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో మహిళలకు ఇచ్చిన హామీల మేరకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి, మహిళలకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు, వడ్డీ లేని రుణాలు తదితర పథకాలు అందిస్తుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో మహిళలకు నాణ్యతలేని చీరలు అందించడంతో మహిళలు తిరస్కరించిన ఘటనలు అనేకం ఉన్నాయని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం చేపట్టిన చీరలు పంపిణీ పథకం మహిళలను మరింత ఆకర్షిస్తుందని మహిళలకు నాణ్యతతో కూడిన చీరలను పంపిణీ చేస్తుందని తెలిపారు. గత ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు తమకు అఖండ మెజారిటీ ఇచ్చారని అదే స్ఫూర్తితో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం ఇప్పటికే మహిళా శక్తి క్యాంటీన్లు, చిన్న తరహా పరిశ్రమలు, పెట్రోల్ బంకులు, రైస్ మిల్లులు ఇచ్చి ప్రోత్సహించిందని తెలిపారు. గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళలను ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకుందని తమ ప్రభుత్వం మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని తమ అభ్యర్థులను గెలిపించుకునేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి మార్కెట్ చైర్మన్ లు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, అంకతి సత్యం, వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్ బిపిఎం శ్రీనివాస్,తహసీల్దార్ రఘు మాజీ జెడ్ టి సిలు నందికొండ రామేశ్వరి, గాలి రవి కుమార్ ఆయా అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి,పబ్బు యాదగిరి, బుచ్చిరెడ్డి, సర్వయ్య,కృష్ణ నాయక్, కాకునూరి నారాయణ గౌడ్, భగవాన్ నాయక్ చింతల చంద్రారెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకులు పద్మ, సువర్ణ, మాలే అరుణ, వెంపటి శ్రీనివాస్, అనుముల శ్రీనివాస్ రెడ్డి, పిల్లి ఆంజనేయులు,కుందూరు రాజేందర్ రెడ్డి, నకిరేకంటి సైదులు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి సొంతింటి కళ నెరవేరుతుంది

**మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్**

**మాడ్గులపల్లి నవంబర్ 25 (జనంసాక్షి):**
ఇందిరమ్మరాజ్యంలోపేదోడిసొంతింటికళనెరవేరు తుందనిమిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తులలక్ష్మారెడ్డి, శాసనమండలి సభ్యుడు కేతావత్ శంకర్ నాయక్ లు అన్నారు. మంగళవారం నల్లగొండజిల్లా మిర్యాల గూడ నియోజకవర్గం మాడ్గులపల్లి మండలం పోరెడ్డిగూడెం గ్రామం లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో మండలంలో ఎక్కడ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొచ్చినగా వెంటనే ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అర్హులైన పేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా అనతి కాలంలోనే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ఇందిరమ్మ రాజ్యం స్థాపన కోసం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమం లో మిర్యాల గూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాలెంపాటి , మండల తహశీల్దార్ సరోజ పావని, ఎంపీడీఓ వంశీధర్, నాయబ్ తహశీల్దార్ కత్తుల సైదులు, ఎంపీఓ సంగీత, ఏపీఎం మధుసూదన్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు జూలకంటి సైదిరెడ్డి, యాతం కళిం గారెడ్డి, మునగాల రామచంద్రారెడ్డి, చింతకాయల సతీష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

**హాలియా, నవంబర్ 25 జనంసాక్షి :**
విద్యార్థులు విద్యతోపాటు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని హాలియా ఎస్ ఐ సాయి ప్రశాంత్ అన్నారు.మంగళవారం 69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా పెద్దపల్లిలో జరగబోయే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు నల్లగొండ జట్టుకు ఎంపికైన స్థానిక ఆకాంక్ష ఉన్నత పాఠశాల విద్యార్థి యోగేందర్ నాయక్ ను ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ చదువుతో పాటు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.అలాగే రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు,డైరెక్టర్ ఉన్నం శ్రీను బాబు లు,ఉపాధ్యాయులు అభినందించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోదాల రవీందర్, మహమ్మద్ కరీం,వ్యాయామ ఉపాధ్యాయుడు ఆవుల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# చింతల భూపాల్‌రెడ్డి సేవలు మరువలేనివి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**చౌటుప్పల్ నవంబర్ 25 (జనంసాక్షి)**
మాజీ సర్పంచ్, సీపీఎం మాజీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చింతల భూపాల్ రెడ్డి మరణం కమ్యూనిస్ట్ ఉద్యమానికి, ప్రజా పోరాటాలకు తీరని లోటని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పేర్కొన్నారు. పట్టణ కేంద్రంలోని భూపాల్ రెడ్డి నివాసానికి వెళ్ళి మంగళవారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. భూపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సత్యం మాట్లాడుతూ.. చౌటుప్పల్ ప్రాంతం ఒక గొప్ప వామపక్ష నాయకుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. తన పోరాట పటిమతో ఈ ప్రాంతంలోని ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. ముఖ్యంగా రైతాంగం కోసం పిలాయిపల్లి కాల్వ ద్వారా సాగునీరు రప్పించడానికి అనేక దఫాలుగా ఉద్యమాలు నిర్వహించి, నీటి సాధనలో భూపాల్ రెడ్డి క్రియాశీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. చౌటుప్పల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ఉన్న సమయంలో పట్టణ అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎప్పుడూ ముందుచూపుతో వ్యవహరించేవారని కొనియాడారు. సీపీఎం పార్టీలో అంచెలంచెలుగా ఎదుగుతూ అగ్రశ్రేణి నాయకుడిగా ఎదిగిన ఆయన అడుగుజాడల్లో అనేకమంది యువత పార్టీ వైపు ఆకర్షితులయ్యారని తెలిపారు. భూపాల్ రెడ్డి ఆశయ సాధన కోసం వామపక్ష శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుర్గు కృష్ణారెడ్డి, నాయకులు పగిళ్ల మోహన్ రెడ్డి, బండారు నరసింహ, ఎండీ పాషా, గోశిక కరుణాకర్, కొండూరు వెంకటేష్, దండ అరుణ్, ఉడుత రామలింగం, రొండి నరసింహ, టంగుటూరు రాములు, బద్దుల సుధాకర్, బోయ మంకులు, దాసరి కృష్ణ, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# భౌతిక శాస్త్ర ఉపాధ్యాయ కాంప్లెక్స్ సమావేశం

**నేరేడుచర్ల (జనంసాక్షి ):**
ప్రాథమికోన్నత స్థాయి పాఠశాలల కాంప్లెక్స్ సమావేశాలలో భాగంగా మూడు మండలాల పరిధి ఉన్నత పాఠశాలల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయ కాంప్లెక్స్ సమావేశం పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రధానంగా ప్రయోగశాల కృత్యాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. పాఠ్యాంశాల్లోని ప్రయోగాలను విద్యార్థులతో ప్రభావంతంగా నిర్వర్తింప జేసేందుకు ఉపాధ్యాయులు చర్చించారు.ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ ప్రయోగశాల కృత్యాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్పీలు ఎం .సైదులు, ఎం ఉమాపతిరెడ్డి ,భౌతిక శాస్త్ర ఉపాధ్యాయని ఉపాధ్యాయులు,జి. శ్రీదేవి, ఎం భానుమతి, స్వప్న, నారాయణమ్మ, ఎం కొండయ్య, ఆర్. శ్రీనివాస్, జనార్దన్, జానకిరాములు, తదితరులు పాల్గొన్నారు.



# బీసీలను నమ్మించి నట్టేట ముంచిన కాంగ్రెస్ పార్టీ

## బి సి జాక్ ప్రతినిధి పెంట నర్సింహా

**భువనగిరి, నవంబర్ 25 (జనంసాక్షి)**

భువనగిరి జిల్లా కేంద్రంలో ఈరోజు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర బిసి జాక్ పిలుపు మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహన కార్యక్రమం స్థానిక ప్రిన్స్ చౌరస్తాలో జేఏసీ ఆధ్వర్యంలో జరిగింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ అనుసరించి రాజ్యాంగబద్ధంగా 9వ షెడ్యూల్లో రిజర్వేషన్లు చేర్చి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని మాట ఇచ్చి ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత బీసీలను మోసం చేసిందని బిసి జాక్ ప్రతినిధులు మాటూరి అశోక్, పెంట నర్సింహ సుర్వి శ్రీనివాసు, సాయిని యాదగిరి అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా మోసంతో స్థానిక ఎన్నికలకు సిద్ధమయ్యారని మాట ప్రకారం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకపోయి రిజర్వేషన్లు రాజ్యాంగబద్ధంగా సాధించి ఎన్నికలకు పోతే బాగుండేదని కేవలం ఓట్లు లబ్ది పొందాలని ఉద్దేశంతోనే రేవంత్ రెడ్డి మోసపూరిత కుట్ర అని ఇకనైనా బీసీలు మేలు కొని మోసగిచ్చిన పార్టీలకు దూరంగా ఉండి ఓట్లతో వారికి సరైన బుద్ధి చెప్పాలని రాబోయే స్థానిక ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో బీసీలను గెలిపించుకునే దిశగా ప్రజలు సన్నద్ధం కావాలని జిల్లాలో రాబోయే రోజుల్లో జరగబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణ పాఠం చెప్పాలని వారు ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు



కొత్త బాలరాజు, పేరపు రాములు, అశోక చారి, శ్యామల శోభన్ బాబు, గోపాల్ పవర్ విక్రమ్, బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, ఉడుత భాస్కర్, ఉదయగిరి విజయ్, పట్నం కపిల్, పులి ప్రదీప్, తుమ్మల నరేష్, వంగరి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో మహిళ మృతి



**బూర్గంపహాడ్ నవంబర్ 25 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం పినపాక పట్టి నగర్ గ్రామానికి చెందిన మేకల రమాదేవి (33) కి కిరాణాషాపు ఆమె పాలిట యమపాశమైంది. మేకల రమాదేవి కిరాణా కొట్టు నడుపుతూ జీవనం సాగిస్తున్నది. ప్రతిరోజూ మాదిరిగానే మంగళవారం ఉదయం కిరాణా షాపు తెరిచేందుకు వెళ్లగా ఇనుప డోర్ కావడంతో పాటు అప్పటికే విద్యుత్ వైర్లు ఎలుకలు కొట్టడం కారణంగా తెగిపడి ఉండటంతో డోర్ కు విద్యుత్ ప్రవహించగా విద్యుద్ఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందింది. మృతురాలి భర్త రామారావు అయ్యప్ప దీక్ష తీసుకుని పూజా కార్యక్రమాల నిమిత్తం బయటకు వెళ్లగా ఈ ప్రమాదం జరగడంతో ఆమె అక్కడికక్కడే మృత్యువాతకు గురయ్యారు. కళ్లెదుటే రమాదేవి మృతిచెందడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. దీంతో గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి. మృతురాలికి భర్త, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.




## పిడిఎస్ యు జిల్లా మహాసభను జయప్రదం చేయండి

**కోదాడ (జనం సాక్షి):**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో బుధవారం జరిగే పి డి ఎస్ యు జిల్లా 23వ మహాసభలను విజయవంతం చేయాలని పి డి ఎస్ యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పులి రాఖి పిలుపునిచ్చారు. పట్టణంలో ప్రభుత్వ కాలేజీ హాస్టల్ లో జరిగిన సమావేశంలో పి డి ఎస్ యు డివిజన్ కార్యదర్శి పులి రాఖి మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగమును ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, విద్యా కాషాయకరణ చేయడానికి అనేక కుట్రలు చేపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య అనేది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి, సమాజ నిర్మాణంలో అభివృద్ధికి తోడ్పడాలి కాని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం వాటికి విరుద్ధంగా నేడు విద్యా రంగమును భ్రష్టు పట్టిస్తూ విద్యార్థుల సమస్యలను విస్మరిస్తున్నారని అన్నారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్లు ఇవ్వకుండా విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేస్తున్నాయని విమర్శించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పి డి ఎస్ యు బలమైన పోరాటాలు నిర్వహించిందని ఆ పోరాటాలను సమీక్షించుకొని, భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకోవడానికి జిల్లా కేంద్రంలో బుధవారం 23వ మహాసభలను నిర్వహించుకుంటుంది. ఈ మహాసభలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య, పి డి ఎస్ యు జాతీయ నాయకులు పి.మహేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు పాల్గొని ప్రసంగిస్తారని తెలియజేశారు. ఈ సమావేశంలో సాయిరాం, సైదులు, వేణు, సంతోష్, భాను, శ్రీమంత్, చరణ్ తదితరులు పాలొగొన్నారు.



## ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి సొంతింటి

# కళ నెరవేరుతుంది

### మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

### ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్

**మాడ్గులపల్లి నవంబర్ 25 (జనంసాక్షి):**

ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి సొంతింటికళనెరవేరు తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తులలక్ష్మారెడ్డి, శాసనమండలి సభ్యుడు కేతావత్ శంకర్ నాయక్ లు అన్నారు. మంగళవారం నల్లగొండ జిల్లామిర్యాల గూడ నియోజకవర్గం మాడ్గులపల్లి మండలం పోరెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రారంభించారు. ఈకార్యక్రమం లో మిర్యాల గూడ సబ్ కలెక్టర్ నారాయణఅమిత్ మాలెంపాటి , మండల తహశీల్దార్ సరోజ పావని, ఎంపీడీఓ వంశీధర్, నాయబ్ తహశీల్దార్ కత్తుల సైదులు, ఎంపీఓ సంగీత, ఏపీఎం మధుసూదన్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు జూలకంటి సైదిరెడ్డి, యాతం కళింగారెడ్డి, మునగాల రామచంద్రారెడ్డి, చింతకాయల సతీష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## రెండవసారి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా కుకుడాల మహేందర్ రెడ్డి

## ప్రధాన కార్యదర్శిగా లవణం ఉపేందర్





**రామన్నపేట, నవంబర్ 25 (జనంసాక్షి):**

రామన్నపేట ప్రెస్ క్లబ్ కమిటీని గౌరవ సలహాదారులు కనుతాల శశిధర్ రెడ్డి(సాక్షి) అధ్యక్షతన సోమవారం సాయంత్రం పట్టణ కేంద్రంలో సమావేశం అయ్యారు. అనంతరం కమిటీని పునర్వ్యవస్థీకరణ చేయడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా ఎండి తఖియోద్దీన్,(నమస్తే తెలంగాణ) తెలుసూరి మల్లేశం(శనార్థి తెలంగాణ),అధ్యక్షులుగా కుకుడాల మహేందర్ రెడ్డి(ఆంధ్రప్రభ) ప్రధాన కార్యదర్శిగా లవణం ఉపేందర్ (ప్రజాజ్యోతి), ఉపాధ్యక్షులుగా బోయపల్లి యాదయ్య(మనం), మద్దెగల్ల నరసింహ (జనంసాక్షి), కోశాధికారిగా జినుకల శ్రీనివాస్ (తెలంగాణ కేసరి), సహాయ కార్యదర్శిగా మీర్జా అర్షద్ బెగ్ (మన తెలంగాణ), ఆర్గనైజర్ గా మాండ్ర సత్యనారాయణ (ప్రజాతంత్ర), ప్రచార కార్యదర్శిగా బొడ్డు పరుశురాం(తొవ్వ) కార్యవర్గ సభ్యులుగా నడిగోటి కృష్ణ(ప్రజాసాక్షి)లను కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం క్లబ్ అధ్యక్షులు కుకుడాల మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లవణం ఉపేందర్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన సీనియర్లు కనుతాల శశిధర్ రెడ్డి, ఎండి తఖియోద్దీన్, తెలుసూరి మల్లేశం లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్యాడి డ్రయర్ ట్రయల్ రన్ నిర్వహణ

**నేరేడుచర్ల ,నవంబర్ 25(జనంసాక్షి):**

వ్యవసాయ మార్కెట్ కమిటీ మార్కెట్ యార్డు నేరేడుచర్ల ఆవరణలో మంగళవారం నాడు ప్యాడీ డ్రైయ్యర్ (ధాన్యం ఆరబెట్టే యంత్రము) యొక్క ట్రయల్ రన్ ప్రకాష్ అగ్రి టూల్స్ హైదరాబాద్ ప్రొప్రయిటర్: చంద్ర మోహన్ రెడ్డి వారి టెక్నీషియన్ నిర్వహించబడింది. ఈ ట్రయల్ రన్ లో ఒక బ్యాచ్ వరి ధాన్యము అనగా 2.5 టన్నులు డ్రై చేయడం జరిగింది. ఒక బ్యాచ్ వరి ధాన్యము డ్రై చేయుటకు 2 గంటల సమయం పడుతుంది మరియు 20 లీటర్ల డీజిల్ ఇంధనం ఖర్చు అవుతుంది. ఈ కార్యక్రమములో వ్యవసాయ మార్కెట్ కమిటీ నేరేడుచర్ల చైర్ పర్సన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహ రావు ,వైస్ చైర్మన్ తాళ్ళ సురేష్ రెడ్డి, కార్యదర్శి సన్నీ,సిబ్బంది రైతులు కిరణ్, ఉపేందర్, వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్లు, పగిడి నవీన్, సమత,అమృతరెడ్డి తదితరులు పాల్గొన్నారు



# వస్తువులను విక్రయించేందుకు వేలం పాటల నిర్వహణ..

**కనగల్, నవంబర్ 25 (జనంసాక్షి)**

మండలంలోని ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయం వద్ద లడ్డు, పులిహోర, గాజులు, కిరాణా సామాగ్రి, అమ్ముకొనుటకు, ఆలయం ఫంక్షన్ హాల్ కిరాయికి ఇచ్చుటకు మంగళవారం ఆలయ అధికారులు వేలంపాటలు నిర్వహించడం జరిగింది. మొదటగా లడ్డు, పులిహోర సంవత్సరం కాలం పాటు అమ్ముకొనుటకు గాను పాటను నిర్వహించగా దామరచర్ల వాసి డి నెహ్రూ 14 లక్షల 14 వేల 141 రూపాయలకు పాటను పాడి హెచ్చుదారునిగా నిలవడంతో అధికారులు పాటను ఆయనకు అప్పగించారు. గాజులు, కిరాణా సామాగ్రి సంవత్సరం వరకు అమ్ముకొనుటకు రాను నల్లగొండ వాసి పి రవికుమార్ 9 లక్షల 65 వేల రూపాయలకు పాడి పాటను సొంతం చేసుకున్నాడు. ఆలయ ఫంక్షన్ హాల్ కిరాయికి ఇవ్వడానికి పాటను నిర్వహించగా సత్తయ్య1 లక్ష రూపాయలకు పాడి దక్కించుకున్నాడు. మూడు పాటల వేలంతో అమ్మవారి ఆదాయం మెరుగుపడిందని అధికారులు వెల్లడించారు. రెండు పాటలను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు వారు వివరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చీదేటి వెంకట్ రెడ్డి, ఆలయ కార్యనిర్వాన అధికారి అంబటి నాగిరెడ్డి, దేవదాయ శాఖ కార్యాలయం పర్యవేక్షకులు పి ఏడుకొండలు, ధర్మకర్తలు కే



ప్రభాకర్, కే శంకర్ రెడ్డి, ఎస్ బాబు, దుర్గమ్మ, రమేష్, బి సైదులు , సీనియర్ అసిస్టెంట్లు జే చంద్రయ్య గౌడ్, జి నాగేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్లు జే నాగరాజు, రాజయ్య, రాజు, సిబ్బంది సిహెచ్ శ్రీకర్, రాజు, వెంకటయ్య, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు పాటలలో పాల్గొన్నారు.

# స్వాగతం బోర్డుపై ఉర్దూ భాషను వాడుకలో తెచ్చిన మున్సిపల్ అధికారులు

## గతంలోనే జనంసాక్షిలో ఉర్దూ భాష పై వివక్ష చూపిన మున్సిపాలిటీ అనే కథనం ప్రచురణ

### ముస్లిం మనోభావాలను కాపాడిన మున్సిపల్ అధికారులు









**దేవరకొండ, నవంబర్ 25 (జనంసాక్షి)** తెలంగాణ రెండవ అధికార భాష ఉర్దూను దేవరకొండ మున్సిపల్ అధికారులు వాడుకలో తెచ్చారు. గతంలో పట్టణ శివారు ప్రాంతాలలో ఉప్పాగు, ముదిగొండ రోడ్డు వద్ద మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వాగతం బోర్డులో కేవలం తెలుగు, ఆంగ్లం అక్షరాలను ఉపయోగించి, ఉర్దూ భాష పై వివక్ష చూపారని ఇస్లాహే ముఅస్రా కమిటీ అధ్యక్షులు మహమ్మద్ ఖాజా మొయినుద్దీన్ ఆధ్వర్యంలో పలువురు మున్సిపల్ కమిషనర్ ఎస్. సుదర్శన్ కి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ముస్లిం సోదరుల మనోభావాలను గౌరవించాలనే ఏకైక ఉద్దేశంతో మున్సిపల్ అధికారులు వెంటనే పట్టణ శివారులో ఏర్పాటు చేసిన స్వాగతం బోర్డుపై ఉర్దూ అక్షరాలతో ఖుష్ ఆమదీత్ దేవరకొండ మున్సిపల్ కౌన్సిల్ అని లిఖించారు. ఈ సందర్భంగా ఇస్లాహే ముఅస్రా కమిటీ అధ్యక్షులు మహమ్మద్ ఖాజా మొయినుద్దీన్ మాట్లాడుతూ దేవరకొండ యావత్ ముస్లిం సమాజం తరపున మున్సిపల్ కమిషనర్, ఏ ఈ, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల బోర్డులపై ఆంగ్లం మరియు తెలుగు తో పాటు తప్పకుండా ఉర్దూ భాషను వాడుకులోకి తేవాలని పేర్కొన్నారు.

# పాలకవీడు మండల రిజర్వేషన్ల పట్ల పునఃపరిశీలన చేయాలి

## నల్ల కండువాలతో మోకాళ్లపై ధర్నా చేసిన బీసీ నేతలు




**హుజూర్ నగర్, నవంబర్ 25 (జనంసాక్షి):**
స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా ఇటీవల ఆర్డిఓ కార్యాలయం కేంద్రంగా ఏర్పాటు చేసిన రిజర్వేషన్ల ప్రక్రియలో బీసీలకు జరిగిన అన్యాయం పట్ల అధికారులు పునః పరిశీలన చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. మంగళవారం హుజూర్ నగర్ లోని ఆర్డీవో కార్యాలయం ఎదుట బీసీ హక్కుల సాధన సమితి, బీసీ జేఏసీల ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తెలంగాణ రాష్ట్రంలోని పలు బీసీ సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు జరుపుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం 22 శాతం బీసీ రిజర్వేషన్తో ముందుకెళ్లాలని నిర్ణయించిన నేపథ్యంలో అప్పటికే బీసీ లకు ఎంతో అన్యాయం జరుగుతున్నప్పటికీ బీసీలు నిరసన తెలియజేస్తూ ఆందోళన కొనసాగిస్తూ జీవో నెంబర్ 46 ప్రతులను దగ్ధం చేస్తూ తమ అభిప్రాయాన్ని వెల్లడిస్తున్న తరుణంలో సూర్యాపేట జిల్లా పాలక వీడు మండలంలో మరింత చిత్రమైన పరిస్థితి నెలకొన్నదని మండలంలో 22 గ్రామపంచాయతీలు ఉండగా కనీసం బీసీలకు ఒక్క స్థానాన్ని కూడా రిజర్వేషన్ ద్వారా కేటాయించలేదని, జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని పాలకవీడు మండల రిజర్వేషన్లు మరొకసారి పునః పరిశీలన చేయాలని ఆయన కోరారు. బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ బీసీలు చేస్తున్న ధర్మ పోరాటానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని తప్పనిసరిగా ఈ విషయంలో విజయం సాధించి తీరుతామని, మండల వ్యాప్తంగా ఒక బీసీ కి కూడా రిజర్వేషన్ కేటాయించకపోవడం ఏమిటని అసలు ఏం జరిగిందో ప్రజలకు వివరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య, జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను, జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్, బీసీ జేఏసీ నాయకులు అవిరేండ్ల నాగేంద్రబాబు, బీఎస్పీ నాయకులు కొండమీది నరసింహారావు అమరారపు వెంకటేశ్వర్లు, కొండా నాయక్, సజ్జాపురం మాజీ సర్పంచ్ నరసింహ, బీసీ హక్కుల సాధన సమితి పాలకీడు మండల అధ్యక్షుడు పేరూరి నాగయ్య, సోమగాని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు సర్కారు చేయూత

## మహిళల అభివృద్ధి కోసం పెద్దపీట వేస్తున్న ప్రజా ప్రభుత్వం





**దేవరకొండ, నవంబర్ 25(జనం సాక్షి)** స్వయం సహాయక మహిళా సంఘాలను బలోపేతం చేయాలన్న తలంపుతో రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీలో భాగంగా మంగళవారం ఆయన నియోజక వర్గం లోని వైష్ణవి ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గానికి సంబంధించి 11.93 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కు లను మహిళా సంఘాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక సంఘాలు బాగుంటే కుటుంబాలు బాగుంటాయని, తద్వారా గ్రామాలు, జిల్లా బాగుపడుతుం దని అన్నారు. గడచిన 10 సంవత్సరాలలో గత ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను ఇవ్వలేదన్నారు. తమ ప్రభుత్వం వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలో ఉన్నప్పటి నుండి మహిళా సంఘాలను పటిష్టం చేసేందుకు కృషి చేస్తున్నదని తెలిపారు. మహిళలు తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లిస్తున్నందున బ్యాంకర్లు కోట్లాది రూపాయలను మహిళలకు రుణంగా ఇస్తున్నారని, ఇది వారిపైఉన్న విశ్వాసం ,నమ్మకానికి నిదర్శనమని అన్నారు. వడ్డీ లేని రుణాలతో పాటు బ్యాంకు లింకేజీ కింద పెద్ద మొత్తంలో రుణాలను ఇవ్వడం జరుగుతున్నదన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని ,మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యంతో పాటు, బస్సు కొనుగోలు ద్వారా ఆదాయం వచ్చేలా ప్రభుత్వం ఆకాశం కల్పించిందని, అలాగే నల్గొండలో మహిళా సంఘాలకు పెట్రోల్ పంపు నిర్వహణ కల్పించడం జరిగిందని,భవిష్యత్తులో దేవరకొండకు సైతం పెట్రోల్ పంపును ఏర్పాటు చేయిస్తామని తెలిపారు .రానున్న రోజుల్లో మహిళా సంఘాలు బలోపేతం కావాల్సి ఉందని, సంఘాల సమస్యలను తీర్చి వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. నియోజక వర్గం లో ప్రస్తుతం 61,000 మంది స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉన్నారని, 5000 పైగా సంఘాలు ఉన్నాయని తెలిపారు. అనంతరం గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్ ,తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి అధికారులు, మండల ,డివిజన్ స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు , తదితరులు హాజరయ్యారు.

# యువత క్రీడల్లో రాణించాలి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
విద్యార్థులు,యువత చదువుతోపాటు క్రీడలపై మక్కువ పెంచుకోవాలని సూర్యాపేట జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు చక్రహరి నాగరాజు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉమ్మడి నల్గొండ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు గండూరి ప్రకాష్ ఆదేశానుసారం తెలంగాణ జూనియర్ అంతర్ జిల్లాల 8 వ రాష్ట్రస్థాయి వాలీబాల్ ఛాంపియన్షిప్ కొరకు జూనియర్ వాలీబాల్ సెలక్షన్స్ ను నిర్వహించారు. క్రీడాకారుల పరిచయం అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడాపోటీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇలాంటి పోటీలను క్రీడాకారులు వేదికగా చేసుకొని అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శి సీతారాం రెడ్డి, సందీప్, ఎల్గూరి రామ్మూర్తి, రవి, ప్రవీణ్, ఉపేందర్ రెడ్డి, వెంకటేశ్వరరావు, వీరస్వామి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎస్సి హెల్త్ టెస్టులను రద్దు చేయాలి

## భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీంలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వొద్దు

## సహజ మరణానికి ఐదు లక్షలకు పెంచాలి

## కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా భవన నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ డిమాండ్

**భువనగిరి, నవంబర్ 25 (జనంసాక్షి)**
భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు నిధులతో చేస్తున్న సిఎస్సి హెల్త్ టెస్టులను రద్దు చేయాలని, వెల్ఫేర్ బోర్డ్ స్కీంలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన అనుమతిని ఉపసంహరించుకోవాలని, సహజ మరణానికి ఐదు లక్షలకు పెంచుతూ పెండింగ్ క్లెయిమ్స్ కు వెంటనే నిధులు విడుదల చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, కల్లూరి మల్లేశం, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



భవన నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ పిలుపు మేరకు జిల్లా కలెక్టరేట్ ముందు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొరిగే సోములు అధ్యక్షతన జరిగిన ధర్నాలో వారు పాల్గొని మాట్లాడుతూ నిర్మాణ కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న వెల్ఫేర్ బోర్డును ఎత్తివేసే కుట్రలో భాగంగా ప్రమాద మరణానికి 10 లక్షలు, సహజ మరణానికి రెండు లక్షలు పెంచి ఈ స్కీంలతో పాటు శాశ్వత, పాక్షిక అంగవైకల్యంకు సంబంధించిన ఈ నాలుగు సంక్షేమ పథకాలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా అమలు చేయాలని జులై 22న రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం. 12 ను విడుదల చేసిందని అన్నారు. విడుదల చేసిన రెండు రోజులకే ప్రైవేటు భీమా కంపెనీలకు 346 కోట్ల రూపాయలను వెల్ఫేర్ బోర్డు నిధులను అక్రమంగా బదిలీ చేశారన్నారు. అదేవిధంగా కార్మికులకు అవసరం లేకున్నా సిఎస్సి హెల్త్ టెస్టులు చేసి ఇప్పటివరకు 500 కోట్ల రూపాయలు వెల్ఫేర్ బోర్డు ద్వారా దుబారా ఖర్చు చేసిందన్నారు. తక్షణమే హెల్త్ టెస్టులను ఆపేసి కార్మికులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో నెం. 12 ను సవరించాలని అన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోరిగే సోములు మాట్లాడుతూ 60 సంవత్సరాలు పైబడిన నిర్మాణ కార్మికులకు ప్రతినెల పెన్షన్ 5000 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వివాహ, ప్రసూతి కానుకులకు లక్ష చొప్పున పెంచాలని డిమాండ్ చేశారు. వెల్ఫేర్ బోర్డ్ అడ్వైజరీ కమిటీని వెంటనే నియమించి బోర్డు నిధులను కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని కోరారు. వెల్ఫేర్ బోర్డు నిధుల దుర్వినియోగం పై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. 2009 నుండి రెన్యువల్ కానీ 13 లక్షలకు పైగా ఉన్న లేబర్ కార్డులను యుద్ధ ప్రాతిపదికన వెంటనే రెన్యువల్ చేయాలని కోరారు.



## 400 ఉచిత ప్యూరిఫైడ్ వాటర్ క్యాన్లు పంపిణీ

**తాజ్ పూర్ మాజీ ఉప సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్**

**భువనగిరి, నవంబర్ 25 (జనంసాక్షి)**
మండలం లోని తాజ్ పూర్ గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ సొంత నిధులతో 400 ఉచిత ప్యూరిఫైడ్ వాటర్ క్యాన్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజ్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ బొమ్మారపు సురేష్, గ్రామ ప్రజలు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మత్స్యశాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోగల గుమ్మడవల్లి గ్రామానికి వచ్చినటువంటి 45 వేల చేప పిల్లలను మంగళవారం మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ బోడ యాదయ్య, మాజీ ఎంపిటిసి బొడ్డుపల్లి సైదులు ల ఆధ్వర్యంలో గ్రామంలోని ఉన్నటువంటి నాగల కుంట, ఎలగల కుంట, సున్నంకుంటల నీళ్లలో చేప పిల్లలను వదిలారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం మత్స్యశాఖను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మత్స్యకారులకు భరోసా కల్పిస్తూ, చేపపిల్లలతో పాటు నాణ్యమైన మేత, రుణాలు, బీమా సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. ఈ పథకం ద్వారా మండలంలోని మత్స్యకార కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతాం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం భారీ వర్షాలు కురవడంతో గ్రామాల్లో ఉన్నటువంటి కుంటలు, చెరువులు అన్ని నిండుకుండలా నిండి జలకలతో కళకళలాడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆలంపల్లి దనయ్య, బచ్చనబోయిన శ్రీనివాస్, పంగ బలరాం, గ్రామపంచాయతీ సిబ్బంది బొడ్డుపల్లి కలమ్మ, శ్రీశైలం, నువుసు ముత్యాలు, వెంకటయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**జనంసాక్షి, కొండమల్లేపల్లి**

## బొల్లారం గ్రామంలో ఘనంగా హనుమాన్ గాయత్రి యజ్ఞం, హెూమం

**గుర్రంపోడు, నవంబర్ 25, (జనంసాక్షి)**
నల్గొండ జిల్లా ,గుర్రంపోడు మండలంలోని బొల్లారం గ్రామంలో మంగళవారం రోజున భక్తిశ్రద్ధలతో హనుమాన్ గాయత్రి యజ్ఞం మరియు హెూమ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామస్తులలో ఆధ్యాత్మిక భావనను పెంపొందించే లక్ష్యంతో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు మరియు ముఖ్య అతిథుల ఆధ్వర్యంలో ఉదయం నుండే ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు జరిగాయి. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య హనుమాన్ గాయత్రి హెూమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బుసిరెడ్డి పాండురంగారెడ్డి, వెలగపూరి కరుణాకర్ రావు, రంగినేని నరసింహారావు హాజరయ్యారు. గురు స్వామి వెంకటరెడ్డి పర్యవేక్షణలో యావత్ కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. ముఖ్య అతిథులు మాట్లాడుతూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా గ్రామంలో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. భక్తి భావనతో కూడిన ఇటువంటి యజ్ఞాల వల్ల సమాజంలో సద్భావన పెరుగుతుందని వారు పేర్కొన్నారు. హెూమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని హనుమంతుని ఆశీస్సులు పొందారు.





## లాక్రోస్లో రాష్ట్ర జట్టుకు ఎంపికైన మచ్చ. పరమేష్

**నేరేడుచర్ల, నవంబరు 25 (జనంసాక్షి):**
ఒలంపిక్ క్రీడలలో నిర్వహించే లాక్రోస్ ఆట రాష్ట్ర జట్టుకు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలంకు చెందిన క్రీడాకారుడు మచ్చ పరమేష్ ఎంపికయ్యాడు. ఇటీవల హైద్రాబాద్లోని పఠాన్చెర్వులోని మైత్రి గ్రౌండ్స్లో నిర్వహించిన రాష్ట్ర పోటీలలో నల్గొండ జిల్లా జట్టు మొదటి స్థానం దక్కించుకోగా, సూర్యాపేట జిల్లా జట్టు రెండవ స్థానం వచ్చింది. జైసూర్యాపేట జిల్లా జట్టు కెప్టెన్ పరమేష్ తెలంగాణ జట్టులోకి ఎంపికయినట్లు తెలంగాణ లాక్రోస్ కోచ్ భానుచందర్ ప్రకటించాడు. ఈ సందర్భంగా మచ్చ పరమేష్ మాట్లాడుతూ తాను ఈ ఆటలో కష్టపడి రాణించానని, ప్రస్తుతం జిల్లా జట్టు నుంచి తాను రాష్ట్ర జట్టులో చోటు దక్కించుకున్నట్లు తెలిపాడు. డిసెంబర్ 5 నుంచి 7 వరకు జమ్మూకాశ్మీర్లో నిర్వహించే జాతీయ పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. మచ్చ పరమేష్ జట్టుకు ఎంపిక కావడం పట్ల తోటి జట్టు సభ్యులు, తల్లిదండ్రులు రాంబాబు, స్వరాజ్యం, పట్టణ ప్రముఖులు అభినందనలు తెలి పారు.



## వైభవంగా ప్రారంభమైన సుబ్రహ్మణ్య షష్ఠి ఉత్సవాలు

సూర్యాపేట(జనంసాక్షి):
జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల శ్రీరామలింగేశ్వర సహిత త్రిశక్తి ఆంజనేయ అయ్యప్ప స్వామి వారి దేవాలయంలో సుబ్రహ్మణ్య షష్ఠి ఉత్సవాలలో భాగంగా మంగళవారం సుబ్రహ్మణ్య స్వామి సేవా సమితి ధ్వర్యంలో సర్వసుక్త హెూమం, ఆశ్లేష బలిపూజ, పాల కావడి, నగర సంకీర్తన వంటి హెూమాలు, మొట్టమొదటిసారిగా సుబ్రహ్మణ్యం స్వామి వ్రతాలు సామూహికంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో హెూమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అనంతుల గణేష్, ధర్మకర్తలు అనంతుల సూర్య నారాయణ, అనంతుల దుర్గాప్రసాద్, శ్రీనివాస్, సందీప్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు రెంటల్ సతీష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తున్నాం : ఐఎన్‌టియుసి



**టేకులపల్లి, నవంబర్ 25 (జనంసాక్షి):**
కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను ఐ ఎన్ టి యు సి యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ భూక్యా నాగేశ్వరరావు,ఫిట్ సెక్రెటరీ కోసూరి సత్యనారాయణ ఖండించారు. ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా నుద్దేశించి వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లు దేశంలోని కార్మికుల హక్కులను భారీగా హరించేల రూపొందించబడ్డాయని, కనీస వేతనాలు, సామాజిక భద్రత, యూనియన్ హక్కులు, సురక్షితమైన పని పరిస్థితులు ఇవన్నీ తీవ్రంగా దెబ్బతింటున్నాయని వారు పేర్కొన్నారు. పనిగంటలను పెంచే ప్రయత్నం శాశ్వత ఉద్యోగాలను కాంట్రాక్టు రైస్ చేసే విధానాలు కార్మికులకు ఉన్న న్యాయపరమైన రక్షణలను తగ్గించే చర్యలు ఇవన్నీ దేశవ్యాప్తంగా అసంతృప్తి ఆందోళనకు దారితీస్తున్న అన్నారు. కార్మిక వర్గాల హక్కులను కాపాడేందుకు, ఈ అన్యాయపూరిత లేబర్ కోడ్లను వెనక్కి తీసుకునే వరకు, అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా, సమన్వయంతో పోరాటాన్ని కొనసాగిస్తాయని స్పష్టం చేశారు. అనంతరం ఓసి మేనేజర్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశంలో ఐ ఎన్ టి యు సి అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ బాసు,రిలే డి ఇంచార్జ్ రామకృష్ణ, శ్రీనివాస్, సేఫ్టీ కమిటీ మెంబర్స్, మైన్ కమిటీ మెంబర్, ఐఎన్టియుసి యూనియన్ కార్మిక సభ్యులు పాల్గొన్నారు.

## మహిళా ప్రాంగణంలో ఉచిత ఎంపిహెచ్ డబ్ల్యూ (ఎఫ్) / ఎఎన్ఎం శిక్షణ కు దరఖాస్తుల ఆహ్వానం

### మహిళా ప్రాంగణాధికారిని వేల్పుల విజేత




**ఖమ్మం , నవంబర్ 25(జనంసాక్షి)**
ఖమ్మం మహిళా ప్రాంగణం, దుర్గాబాయి మహిళా శిశువికాస కేంద్రం, టేకులపల్లి, ఖమ్మం నందు ఉచిత ఎం పి హెచ్ డబ్ల్యు / ఏ.ఎన్.ఎం ట్రైనింగ్ 2025-2027 విద్యా సంవత్సరమునకు మొదటి సంవత్సరంలో ప్రవేశం నిమిత్తం ఇంటర్మీడియట్ పూర్తి చేసిన (ఏ గ్రూపు వారైనా సరే) 17 సంవత్సరాలు నిండి ఉన్న మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం అని 28-11-2025 దరఖాస్తుకు ఆఖరు తేదీ అని ఆసక్తి గల విద్యార్థినులు ఉమ్మడి ఖమ్మం , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మహిళా అభ్యర్థులు తమ యొక్క పదవ తరగతి, ఇంటర్మీడియట్ మార్కులు మెమోలు , నాలుగో తరగతి నుంచి పదవ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లు రెండు ఫోటోలు తీసుకొని మహిళా ప్రాంగణానికి కార్యాలయంలోనే ఆన్లైన్ చేయబడును అని మహిళా ప్రాంగణం నందు ఇట్టి శిక్షణ , భోజన, వసతి ఉచితంగా స్టడీ మెటీరియల్, యూనిఫామ్ పరీక్ష ఫీజు పూర్తిగా ఉచిత పొందవచ్చు అని ఇంటర్మీడియట్ పూర్తి చేసిన మహిళా అభ్యర్థులందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా మహిళా ప్రాంగణాధికారిని వేల్పుల విజేత తెలిపారు. అభ్యర్థులే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలనుకుంటే http://chfw.telangana.gov.in అనే వెబ్సైట్ నందు ఆన్లైన్ అప్లికేషన్ లో దుర్గాబాయి మహిళ శిశు వికాస MPHE. (F) నర్సింగ్ కాలేజ్, టేకులపల్లి,ఖమ్మం అని పేరుపై సెలెక్ట్ చేసి దరఖాస్తును సమర్పించ వలెను.. దీని కొరకై 200 ( రెండు వందలు మాత్రమే) రూపాయల డిడిని Commissioner of health and family welfare, telangana, Hyderabad వారి పేరు మీదుగా డిడి తీసి ఆన్లైన్లో దరఖాస్తు సమర్పించ వలెను ( లేదా ) మా మహిళా ప్రాంగణమునకే వస్తే మేమే 200 DD ని కూడా అందిస్తాము అమె అన్నారు

# చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు





**చింతకాని , నవంబర్ 25 (జనంసాక్షి)**
చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నీ డాక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసారు ఆరోగ్య కేంద్రం లోని రోగుల వివరాలను వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు ఏమైనా మందులు కొరత ఉన్నదా పాము కాటుకి కుక్క కాటుకి వ్యాక్సిన్సు అందుబాటులో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. తర్వాత బయట రోగులతో ముచ్చటించి వారి కి ఇంకా ఇబ్బందులు ఉన్నాయా సరైన చికిత్స జరిపి రోగులకు మందులు అందిస్తున్నారని తెలుసుకున్నారు కదా అనంతరం వ్యాక్సిన్ రూమ్ లో ఐ ఎల్ ఆర్ డీ ఫ్రీజరు టెంపరేచర్ గురించి పరిశీలించి సిబ్బందికి తగి సూచనలు చేసినారు. తర్వాత సిబ్బందికి సూచనలు ఫేషియల్ అటెండెన్స్ తప్పనిసరిగా సమయపాలన పాటించి విధులకు హాజరు కావలసిందిగా కోరనైనది అదేవిధంగా మండల వైద్యాధికారి డాక్టర్ ఆల్తాఫ్ అన్ని కార్యక్రమాల మీద 100% టార్గెట్లు పూర్తయి విధంగా సిబ్బందికి తగు సూచనలు చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాలు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అవసరమైతే హై రిస్క్ కేసులు అయితేనే తప్ప ఆపరేషన్లు కు ప్రోత్సహించాలని సిబ్బందికి చూసించారు.



### గొల్లపల్లిలో ఇందిరా మహిళా శక్తి

# చీరల పంపిణీ

**టేకులపల్లి,నవంబర్ 25(జనంసాక్షి):**
మండలంలోని గొల్లపల్లి గ్రామపంచాయతీలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం స్వయం సహాయక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు గొల్లపల్లి గ్రామపంచాయతీ వివో అధ్యక్షురాలు పొగాకు లక్ష్మి, గ్రామ దీపిక కక్కెర్ల రోజా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దోర్నాల విజయ మోహన్ రావు,ఇల్లందు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ బుర్ర ధర్మయ్య గౌడ్,యాసారపు నరసయ్య గౌడ్, మొగలగాని రాజు గౌడ్,దోర్నాల శ్రీనివాస్,వల్లాల కృష్ణ గౌడ్,పొగాకు రాజేందర్,వల్లాల రామారావు గౌడ్, బొమ్మర్ల శ్రీనివాస్ గౌడ్, ఆకుల వెంకటేశ్వరరావు, యాసారపు జానయ్య గౌడ్, యాసారపు మహేష్ గౌడ్, బండి శంకర్ గౌడ్, డ్వాక్రా మహిళా సంఘ సభ్యులు ఇందిరమ్మ చీరల పంపిణీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సీసీ రోడ్లకై ఏళ్ల తరబడి నిరీక్షణ

### పట్టించుకోని ప్రజా ప్రభుత్వాలు

**దమ్మపేట నవంబర్ 25 (జనంసాక్షి):**
దమ్మపేట మండలం మందలపల్లి గ్రామం ప్రకాష్ నగర్ కాలనీలో సిసి రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. డ్రైనేజీలు,సరైన రోడ్లు లేక ఎవరికీ చెప్పిన పట్టించుకోక ప్రజలు తీవ్ర నిరుత్సాహానికి లోనవుతున్నారు.ప్రభుత్వ కార్యాలయాలకు కూతవేటు దూరంలో ఉన్న ఈ కాలనీలో నిత్యం రైతులు పొలాలకు వెళుతూ వస్తూ ఉంటారు.సరైన రోడ్డు మార్గాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.అధికార పార్టీ నాయకులు తూతూ మంత్రంగా కొద్దిపాటి రోడ్లు పోసి పబ్బం గడుపుతున్నారని,ప్రజల అవసరాల దృష్ట్యా రోడ్డు మార్గాలపై దృష్టి సారించడం లేదని ఎన్నికల సమయంలో మాత్రమే తమకు గ్రామస్తులు గుర్తుకు వస్తారని మిగిలిన సమయంలో తమ అవసరాలను గుర్తించే నాయకులే లేరని గ్రామస్తులు వాపోతున్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా గ్రామస్తులతో చర్చించి తమ అవసరాలను గుర్తించి తమ గ్రామాన్ని అభివృద్ధి చేయాలని ప్రకాష్ నగర్ కాలనీ వాసులు ముక్తకంఠంతో ఏకతాటిపైకి వచ్చారని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ఇకనైనా అధికార పార్టీ నాయకులు కలగజేసుకుని ప్రకాష్ నగర్ కాలనీకి సరైన సదుపాయాలు కల్పించాలని ప్రజలు కోరుకుంటున్నారు.ఇ

# మహిళ ఆత్మహత్య.



**బూర్గంపహాడ్ నవంబర్ 25 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం కోయగూడెం గ్రామానికి చెందిన బింగి కృష్ణవేణి (40) ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. బింగి కృష్ణవేణి అంగన్వాడీ టీచర్ గా పని చేస్తూ జీవనం కొనసాగిస్తుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఆర్థికంగా ఇబ్బందులు తలెత్తడంతో మనస్థాపం చెంది సోమవారం అర్ధరాత్రి ఇంట్లో దూలానికి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. ఈ సంఘటన సమాచారం అందుకున్న పోలీసులు మంగళవారం సంఘటనా స్థలానికి చేరుకుని మృతికి గల కారణాలను కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు. మృతురాలి తల్లి కణితి కౌసల్య ఫిర్యాదు మేరకు ఎస్సై మేడా ప్రసాద్ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలికి భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# ప్రజలకు నాణ్యమైన న్యాయ సేవలే లక్ష్యం



**మధిర, నవంబర్ 25 (జనంసాక్షి):** శాఖా పరమైన తనిఖీలలో భాగంగా జిల్లా ఆరవ అదనపు న్యాయమూర్తి మారగాని శ్రీనివాస్ మంగళవారం మధిర కోర్టును సందర్శించారు. కోర్టులో శాఖా పరమైన తనిఖీల్లో కోర్టు రికార్డులు, పెండింగ్ కేసుల స్థితి, రోజువారీ విచారణ ప్రక్రియ, కోర్టు పరిపాలన, కక్షిదారులకు అందిస్తున్న సేవలు తదితర అంశాలను ఆయన పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో జడ్జి శ్రీనివాస్ మాట్లాడుతూ న్యాయవ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు అవసరమైన మౌలిక మార్పులు అవగాహన పరిస్థితులను నిర్వహించే బాధ్యత మన అందరిది అన్నారు. కోర్టులకు వచ్చే ప్రతీ కక్షిదారునికి సమయానికి న్యాయం అందించేందుకు సిబ్బంది, అధికారులు తమ తమ బాధ్యతలను నిజాయితీగా నిర్వర్తించాలని సూచించారు. రెండు కోర్టుల సిబ్బంది ని సమన్వయం చేసుకుంటూ పని చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధిస్తున్న స్థానిక న్యాయమూర్తి దీప్తి వేములను అభినందించారు. అంతేకాకుండా, ప్రతి ఒక్కరూ జవాబుదారీతనంతో పనిచేస్తేనే న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసం మరింత బలపడుతుంది. కేసుల పెండెన్సీ తగ్గించడానికి వేగవంతమైన విచారణలు, పారదర్శక విధానం అత్యంత కీలకంఅని ఆయన పేర్కొన్నారు. కోర్టు ప్రాంగణం, రికార్డు నిర్వహణ, డిజిటల్ సర్వీసుల అమలు, ఫైల్ మూవ్‌మెంట్ సిస్టమ్‌పై కూడా ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు సహాయకంగా ఉండే విధంగా కోర్టు సిబ్బంది మరింత శ్రద్ధ చూపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మధిర కోర్టు న్యాయమూర్తి దీప్తి వేముల మాట్లాడుతూ న్యాయాన్ని ప్రజలకు మరింత చేరువగా ఉండేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్టు సూపరింటెండ్స్ తోట వెంకన్న, మల్లేశ్వరరావు సురేంద్రమణి, సుజాత, దివి, వినయ్,ఉపేందర్,పవన్కల్యాణ్,శ్రావణి, వందన, నాగమణి ,న్యాయవాదులు, న్యాయ సిబ్బంది, పరిపాలనా అధికారులు పాల్గొన్నారు.

## మల్లిక్ కు మాతృవియోగం సండ్ర పలువురి ప్రముఖుల పరామర్శ



**ఖమ్మం, (జనంసాక్షి) :** రిపోర్టర్ గా సుదీర్ఘ కాలం పాటు పనిచేసిన బస్వోజు మల్లిక్ కు మాతృవియోగం చెందడంతో విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మంగళవారం ఉదయం ముదిగొండ లోని మల్లిక్ స్వగృహం సందర్శించి వారి తల్లి భౌతిక ఖాయం వద్ద పుష్పగుచ్ఛలుంచీ నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఈసందర్భంగా పరామర్శించి తమ ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు. సండ్రతో పాటు మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బంకా మల్లయ్య, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, సిపిఎం అభ్యర్థి కట్టకూరు ఉపేందర్, సీనియర్ నాయకులు మందరపు వెంకన్న, సిపిఎంసీనియర్ నాయకులు మందరపు వెంకన్న, వెంకటాపురం మాజీ సర్పంచ్ కోటి అనంత రాములు, టిడిపి నాయకులు గుర్రం సంగయ్య, సిపిఎం నాయకులు రాయల వెంకటేశ్వర్లు, రాయల శ్రీనివాసరావు, షేక్ లాల్ సాహెబ్, నాగర్జున, ఇతర గ్రామ పెద్దలు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు గౌరవం దక్కుతుంది

○ దానికి ఉదాహరణే జిల్లా అధ్యక్షురాలుగా దేవి ప్రసన్న నియామకం

○ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం



**పినపాక, నవంబర్ 25 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీలో కష్టపడే ప్రతి వారికి గౌరవం దక్కుతుందని దానికి నిదర్శనమే జిల్లా అధ్యక్షురాలు ఎన్నిక అని కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం అన్నారు. మంగళవారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో మహిళలకు అధిక ప్రాధాన్యం కల్పించి జిల్లా అధ్యక్షురాలిగా దేవి ప్రసన్నను నియమించి నిరూపించామని తెలియజేశారు. దీనికి సహకరించిన పిసిసి అధ్యక్షులకు, ముఖ్యమంత్రికి, జిల్లా మంత్రులకు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మాటలు చెప్పే పార్టీ కాదని కేవలం చేతల్లోనే చేసి చూపిస్తుందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో, అలాగే రాబోయే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మరిన్ని విజయాలు సాధిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, తొలేం అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో అభివృద్ధి పథంలో తెలంగాణ

**చంద్రుగొండ,నవంబర్ 25(జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ అభివృద్ధి పదవులు దూసుకుపోతుందని చంద్రుగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి సురేష్ అన్నారు. మంగళవారం ఆయన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ అందే విధంగా ప్రతి కార్యకర్త పని చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సారేపల్లి శేఖర్, బుంగ శీను, చాపల మడుగు లక్ష్మణ్, నున్న శ్రీను, చాపలమడుగు రాములు, సంక శంకర్, ఇస్లావత్ రుక్మిణి, సయ్యద్ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.



## కోయచలకలో ఇందిరమ్మ చీరల జాతర - మహిళల్లో ఆనందోత్సాహం



**రఘునాధపాలెం నవంబర్ 25 (జనంసాక్షి):** రఘునాధపాలెం మండలం కోయచలక గ్రామం లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని AMC చైర్మన్ హనుమంతరావు , గ్రామ మాజీ ఉప సర్పంచ్ చెరుకూరి పూర్ణచంద్రరావుతో కలిసి శనివారం ఘనంగా ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మహిళకు చీరలను ఇంటింటికీ వెళ్లి అందజేయాలని కార్యక్రమాన్ని చేపట్టారు గ్రామంలోని ప్రతి మహిళకు చీరలు అందేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించినట్లు అధికారులు చెప్పారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ఆనందాన్ని వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి, స్థానిక నేతలకు అభినందనలు తెలిపారు. ఇందిరమ్మ చీరల పంపిణీ పథకం మహిళల సంక్షేమం దిశగా ప్రభుత్వం తీసుకున్న మరో మంచి నిర్ణయమని నాయకులు పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకూ పర్యవేక్షణ చేస్తూ ఏ ఒక్కరూ మిగలకుండా పంపిణీ పూర్తి చేయాలని సంబంధిత శాఖలు కృషి చేస్తున్నట్లు అధికారులు వివరించారు. కార్యక్రమంలో AMC డైరెక్టర్ చెరుకూరి సీతారాములు, కాంగ్రెస్ నాయకులు మాదంశెట్టి హనుమంతరావు, మాదంశెట్టి సీతారాములు, అమరం అప్పారావు, చెరుకూరి కృష్ణారావు, బలుసుపాటి శేషయ్య, ఏసు, చిమ్మపూడి గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు పాపాయి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ దీపికలు, పంచాయతీ కార్యదర్శి రాజ్యలక్ష్మి, జిపిఓ రాజారత్నం తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, మహిళలు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని స్వాగతిస్తూ నేతలకు తెలిపారు. గ్రామంలో ఇటువంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు జరగడం అభినందనీయం అని ప్రజలు అభిప్రాయపడ్డారు.



## త్రివేణి లో మాక్ పార్లమెంటు

**ఖమ్మం, (జనంసాక్షి):** ప్రజాస్వామ్యంలో పార్లమెంట్ పరిపాలన దక్షతను, విద్యార్థులకు అవగాహన ఇప్పించుట కొరకు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా త్రివేణి పాఠశాలలో మాక్ పార్లమెంటును నిర్వహించినట్లు డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుండి మాతృభాషతోపాటుగా జీవనోపాధికి అవసరమైన ఆంగ్ల భాషను అజెండాగా తీసుకొని.. ఎగువ సభ దిగువ సభలను విద్యార్థినీ విద్యార్థుల చేత నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు.. తాము తీసుకున్న పాత్రలలో తమ నైపుణ్యతను ప్రదర్శించి పరవశింప చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి -త్రివేణి విద్యాసంస్థల అధిపతి వై వెంకటేశ్వరావు గారు, సి ఆర్ ఓ మురళీకృష్ణ గారు, ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ గారు, వైస్ ప్రిన్సిపల్ స్వప్న,ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ చార్లెస్ గారు, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ సందీప్ గారు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, సోషల్ క్లబ్ మెంబర్స్, తదితరులు పాల్గొని.. హర్షద్వానాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అన్నదానం మహాదానం..



**ఖమ్మం రూరల్,నవంబర్ 25 (జనం సాక్షి)** అన్ని దానాల కన్న అన్నదానం గొప్పదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలం లోని తీర్దాల గ్రామం లో సంగమేశ్వర స్వామి ఆలయంలో శ్రీ ధర్మశాస్త్ర మణికంఠ బృందం ఇరుముడి కార్యక్రమానికి అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లో కన్నా అన్నదాన కార్యక్రమం చేయడం చాలా గొప్పదని తెలిపారు. 1200 మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు తేజావత్ పంతులు నాయక్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మద్ది మల్లారెడ్డి,మద్ది వీరారెడ్డి,తోట వీరభద్రం,సింగిరెడ్డి బోసిరెడ్డి, సాబాద్ మాధవరెడ్డి గురు స్వామి యుగంధర్, భూక్య శివ స్వామి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

# స్థానిక సంస్థల ఎన్నికలకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలి

○ఊరూరా గులాబీ జెండా ఎగరాలి

○నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

○బీఆర్ఎస్ మండల విస్తృతసాయి నాయకుల సమావేశం





**రామన్నపేట, నవంబర్ 25 (జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో స్థానిక సంస్థల ఎన్నికలపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించడానికి పార్టీ శ్రేణులు సమైక్యంగా కృషి చేయాలని అన్నారు.గ్రామాల్లో బీఆర్ఎస్ సానుభూతిపరులను, కేసీఆర్ అభిమానులను ఏకం చేయాలని,గత పదేళ్ళలో కేసీఆర్ చేసిన అభివృధి సంక్షేమ పథకాలే మన అభ్యర్థులను గెలిపిస్తాయని అన్నారు. రెండేళ్ల నుండి కాంగ్రెస్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, కాంగ్రెస్ చేసిన మోసాలు, బీఆర్ఎస్ పార్టీ చేసిన సంక్షేమాన్ని గుర్తు చేస్తూ ప్రజల దగ్గరకు తీసుకెళ్లాలని సూచించారు.కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోయామని ప్రజలు స్పష్టమైన అవగాహనతో ఉన్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని సర్వేలలో బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నాయని తెలిపారు.కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టే ధైర్యం లేక ఇన్ని రోజులు కాలయాపన చేసింది.స్వల్ప కాలంలో ఎక్కువ వ్యతిరేకత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూట కట్టుకున్నారని అన్నారు.మనకు ఉన్న ప్రతి అనుకూల పరిస్థితులను సద్వినియోగం చేసుకోవాలని, గెలుపు గుర్రాలకే ప్రాధాన్యత ఇస్తూ పార్టీ విజయానికి దోహత పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ ఎంపీపీ నీల దయాకర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, వేమవరం సుధీర్ బాబు, దోమల సతీష్, గొరిగే నరసింహ, పున్న వెంకటేశం, మాజీ సర్పంచులు కోళ్ల స్వామి, బందెల యాదయ్య జిల్లా నాయకులు బద్దుల రమేష్, ఎస్.కె చాంద్, పట్టణ అధ్యక్షుడు పోతరాజు సాయి నాయకులు బత్తుల వెంకటేశం, జంగిలి నరసింహ, బాలగోని నరసింహ, మంటి లింగస్వామి, కోళ్ల కిషన్, జాడ సంతోష్, బొడ్డు ఆల్లయ్య, పోతరాజు శంకరయ్య, ఆవుల నరేందర్, దాసరి శ్రవణ్ రెడ్డి, బండ శ్రీధర్ రెడ్డి, ఆవుల శ్రీధర్, గర్దాస్ విక్రమ్, గుండాల రాంబాబు, మామిళ్ళ అశోక్, బొల్లం సతీష్, పున్న వెంకటేశం, గంగుల రాఘవరెడ్డి, ముక్కాముల నరేందర్, బొడ్డుపల్లి రాజు, కోడి పాండు, ఎండి అజాజ్, అమరేందర్ రెడ్డి, బొలుగుల కృష్ణ, నల్ల సైదులు, వంగాల యాదయ్య, గర్దాస్ కరుణాకర్, కేశ వీరస్వామి, అనంత చారి, మామిళ్ల కుమార్, ఎండి మోసబ్, ఎండి అంజత్, కల్లూరి నరేష్, చెరుకు ఉపేందర్, చిట్టిమల్ల అంజయ్య, వర్కల రవీందర్, మల్లేశం, మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భువనగిరి రూరల్, నవంబర్ 25(జనం సాక్షి)** భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి జేజేఆర్ ఫంక్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. భువనగిరిశాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతు మహిళలు అభివృద్ధి చెందితేనే గ్రామం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వంఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ప్రజాపాలన ప్రభుత్వానికి మహిళలు అండగా ఉండాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రావి సురేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ బాబురావు, మండల పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, నాగిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ చుక్క స్వామి, పచ్చిమట్ల శివరాజ్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు గాదే కరుణాకర్, మండల పార్టీ యూత్ అధ్యక్షులు కనుకుంట్ల కొండల్ గ్రామ యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జూనూతల లో ఘనంగా అలిపిరి గుట్ట ఆంజనేయ స్వామి వార్షికోత్సవం



**గుర్రంపోడు, నవంబర్ 25,(జనం సాక్షి)** నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలంలోని జూనూతుల గ్రామం మంగళవారం రోజున ఆధ్యాత్మిక శోభతో వెలిగి పోయింది. గ్రామ శివారులోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అలిపిరి గుట్ట పబ్బతి ఆంజనేయ స్వామి వారి దేవాలయం రెండవ వార్షికోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.ఈ పవిత్రమైన వేడుకకు ప్రజలు, భక్తులు తరలివచ్చారు. ముఖ్యఅతిథిగా గుర్రంపోడు మండల తహసీల్దార్ శ్రీనివాస్ హాజరై, స్వామివారి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఉదయం నుండే ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు ప్రారంభమయ్యాయి. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి, మహా హారతి ఇచ్చారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానం పంపిణీ చేశారు. ముఖ్యఅతిథి ఎమ్మార్వో శ్రీనివాస్ గారు మాట్లాడుతూ, "గ్రామ ప్రజల భక్తిభావం ఎంతో గొప్పదని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజంలో శాంతి, సద్భావన వెల్లివిరుస్తాయని" కొనియాడారు. అనంతరం వార్షికోత్సవానికి సహకరించిన దాతలను సన్మానించారు,

## మహిళలకు చీరలు పంపిణీ

**హుజూర్ నగర్, నవంబర్ 25 (జనంసాక్షి):** నియోజకవర్గంలోని మఠంపల్లి మండలం యాతవాకిళ్ళ గ్రామంలో ప్రభుత్వం మహిళా శక్తి పేరున అందించే చీరలను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతులమీదుగా మంగళవారం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో ఇందిరా మహిళ శక్తి పేరున రాష్ట్రంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతీ మహిళకు చీరలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కిసరి వెంకన్న, బొమ్మకంటి వేంకటేశ్వర్లు, బండి వెంకట్ రెడ్డి,బుడగ నాగులు, కాసాని వీరమ్మ ,బొమ్మకంటి బాలనాగయ్య, కుక్కల వెంకన్న,బుడగ అశోక్, మట్టపల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచితపశువైద్యశిబిరాలనురైతులు సద్వినియోగం చేసుకోవాలి

ఉమ్మడి రాష్ట్ర విశ్రాంత జాయింట్ డైరెక్టర్ డా. వి కె శర్మ

జిల్లా పశువైద్య అసిస్టెంట్ డైరెక్టర్ అధికారి డా. జూలకంటి వెంకట్ రెడ్డి




**మాద్గులపల్లి నవంబర్ 25 (జనంసాక్షి):** ప్రభుత్వపశువైద్య,పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక పశు వైద్యశిబిరాలనురైతులు పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలనిఉమ్మడి రాష్ట్ర విశ్రాంత జాయింట్ డైరెక్టర్ డా. వి కె శర్మ, నల్లగొండ జిల్లా పశు వైద్య అసిస్టెంట్ డైరెక్టర్ అధికారి డా. జూలకంటి వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం మాడ్గులపల్లిమండలపశువైద్యశాలఆధ్వర్యంలో మండలంలోని చెరువు పల్లి గ్రామం లో నిర్వహించిన ప్రత్యేక పశువైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రత్యేక ఉచిత పరిష వైద్య శిబిరంలో గ్రామానికి చెందిన 50 పశు వులకు గర్భ కోశ పరీక్షలునిర్వహించడంజరిగిందన్నారు.ఈ సందర్భంగా పశు వులను పర్యవేక్షించి పాడి రైతుల కుపలుసలహాలుసూచనలుచేశారు.పశు వైద్యాధికారులు డాక్టర్ రాంరెడ్డి, యశ్వంత్, సందీప్ కుమార్, అశోక్ , శ్రీకాంత్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, నాగేంద్ర, శ్రావణ్, సాయిరాం, స్వామి నాయక్, సంతోష్, తులసి, పరశురామ్ పాల్గొని పశువులకు చూడి పరీక్షలు చేసి పాడి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్, పశు వైద్య సిబ్బంది శ్రీలత, జయమ్మ,మెహబూబ్, రాకేశ్ , వినోద్, గోపాలమిత్ర లు రవి , సూపర్ వైజర్ శ్రీనివాస్, రైతులు సాంబిరెడ్డి ,భూపాలరెడ్డి, శ్రీనివాసరెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమమునకు ఆర్థిక సహకారం అందించిన దుర్గ వెటర్నరీ ఫార్మా మెడికల్స్ అధినేత శ్రీ కొలనుపాక రామరావు పాల్గొని పాడి పశువులకు ఉచితంగా వివిధ రకాల మందులు సరఫరా చేశారు, ఇంటాస్ వెట్ ఫార్మా ప్రతినిధి వెంకటరెడ్డి, మణికైండ్ ఫార్మా ప్రతినిధులు సంజీవ్ భాను ప్రకాష్ తదితరులుపాల్గొన్నారు .



## అంగన్వాడి భవనం, సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన



**మాడ్గులపల్లి నవంబర్ 25 (జనంసాక్షి ):** మాడ్గులపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మాణం చేయనున్న అంగన్వాడి భవనం తోపాటు కేంద్ర ప్రభుత్వ నిధులు రూ. 25 లక్షలవ్యాయామం తో గ్రామంలో నిర్మాణం చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల వెంకన్న, జిల్లా నాయకుడు కట్టా సిద్ధార్థ రెడ్డి లు మాట్లాడుతూ రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో మండల కేంద్రమైన ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ప్రజలు గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి మద్దతు తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మి కాంగ్రెస్ పార్టీ నాయకులు కోదూరు వెంకటయ్య ఆరూరి నరేష్ కోడూరు వెంకన్న, గణేపల్లి మోహన్, తదితరులు పాల్గొన్నారు.